https://epaper.agranetha.com
RNI NO : TELTEL/2015/66279



# అగ్రనేత

తెలుగు దినపత్రిక
Telugu Daily

ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ | ఎడిటర్ : ఉప్పగల్ల సంతోష్ కుమార్ | సంపుటి : 09 | సంచిక : 146 | పేజీలు : 4 | వెల: రూ : 2 | శుక్రవారం , 2 ఆగస్టు 2024

## రాష్ట్ర మంత్రివర్గ సమావేశం..

## కొత్త రేషన్‌కార్డుల జారీపై కీలక నిర్ణయం




హైదరాబాద్ ,**అగ్రనేత** న్యూస్ : అసెంబ్లీలోని కమిటీ హాల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ధరణి పేరును భూమాతగా మారుస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌కు గ్రూప్-1 పోస్ట్ డీఎస్పీ ఉద్యోగాలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.కొత్త రేషన్ కార్డుల జారీకి కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త రేషన్ కార్డుల జారీకి సంబంధించిన విధివిధానాల రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన రేషన్ కార్డుల జారీ విధివిధానాల సబ్ కమిటీ ఏర్పాటు కానుంది. రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డు విడివిడిగా ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క వ్యవహరించనున్నారు.

## ఏపీ ప్రజలకు గుడ్‌న్యూస్..



### భారీగా తగ్గిన ధరలు..

ప్రస్తుతం ధరలు మండిపోతున్నాయి. నిత్యవసర వస్తువుల ధరలతో సామాన్యులు సైతం ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రజలకు ఉపశమనం కలిగించే ప్రకటన చేసింది. నిత్యవసర వస్తువుల అయిన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను తగ్గించాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. అయితే మార్కెట్లో కిలో కింది పప్పు ధర రూ.160గా ఉండగా, 10 రూపాయలు తగ్గించింది. దీంతో ప్రస్తుతం కిలో పప్పు ధర రూ.150కి చేరింది. అలాగే కిలో బియ్యం ధర రూ.48 ఉండగా, ఇప్పుడు రూ.47కు చేరింది.ఇప్పుడు తగ్గించిన ధరలతో రైతు బజార్‌లో కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ఈ తగ్గించిన ధరలతో గురువారం నుంచి విక్రయిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన ఈ నెల రోజుల వ్యవధిలో బియ్యం, కంది పప్పు ధరలను రెండుసార్లు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన గుర్తు చేశారు.




## స్కిల్ యూనివర్సిటీకి సీఎం రేవంత్ శంకుస్థాపన..

### రూ. 100 కోట్ల నిధులు విడుదల



**అగ్రనేత** న్యూస్ : రంగారెడ్డి జిల్లా మీర్‌ఖాన్‌పేటలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి శంకుస్థాపన చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ స్కిల్ యూనివర్సిటీ కోసం 57 ఎకరాల స్థలం కేటాయించారు. 100 కోట్ల నిధులను విడుదల చేశారు. వచ్చే ఏడాది నుంచి ఇక్కడ అడ్మిషన్స్ ప్రారంభించనున్నారు. అంతకుముందు తెలంగాణ అసెంబ్లీలో స్కిల్ వర్సిటీ బిల్లుపై చర్చ జరిగింది. మహాత్మగాంధీ స్ఫూర్తిగా.. తెలంగాణలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. స్కిల్ వర్సిటీలో మొత్తం 17 కోర్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ ఏడాది 6 కోర్సులు ప్రారంభిస్తామన్నారు. ఏడాదికి యావరేజ్ ఫీజు రూ.50 వేలుగా ఉంటుందన్నారు సీఎం రేవంత్. తెలంగాణ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం స్కిల్ యూనివర్శిటీని ఏర్పాటు చేస్తుందన్నారు మంత్రి శ్రీధర్‌బాబు. స్కిల్ యూనివర్శిటీ కోసం శాశ్వత క్యాంపస్‌ను ఏ ం ా ్ ట ు చేయబోతున్నామన్నారు. యువతకు ఉపాధితో పాటు రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి తోడ్పాటు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. స్కిల్ యూనివర్సిటీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. అందరి సలహాలు, సూచనలు తీసుకున్నామన్నారు. అందరికి మేలు జరిగేలా స్కిల్ యూనివర్సిటీ ఉంటుందని వివరించారు. కొంతమంది వ్యక్తుల కోసమే ప్రైవేటు య ు ా ని వ ర్సి ట ీ ల న ు తీసుకువచ్చారని విమర్శించారు.

## శ్రీశైలంలో చంద్రబాబు పర్యటన..

## కృష్ణమ్మకు జలహారం

**అగ్రనేత** న్యూస్ : సీఎం చంద్రబాబు శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్నారు. ఉదయం హెలికాప్టర్‌లో తాడేపల్లి నుంచి సున్నిపెంటకు వెళ్లారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన శ్రీశైలం వెళ్లారు. మంత్రులు నిమ్మల రామానాయుడు, బీసీ జనార్ధన్ రెడ్డి, ఫరూక్, గొట్టిపాటి, ఎంపీ శబరి, ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి.. సీఎంకు స్వాగతం పలికారు. మల్లన్న ఆలయానికి చేరుకున్న చంద్రబాబుకు ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆ తర్వాత స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం చంద్రబాబుకు ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనాలిచ్చారు. శ్రీశైలం ప్రాజెక్ట్ దగ్గర పరవళ్లు తొక్కుతున్న కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి ప్రత్యేక పూజలు చేశారు చంద్రబాబు. అక్కడి నుంచి శ్రీ సత్యసాయి జిల్లాకు వెళ్లారు.మడకశిర మండలం గుండుమల గ్రామానికి చెందిన రామన్నకు స్వయంగా పెన్షన్ అందించారు. కుటుంబ సభ్యులతో ముచ్చటించారు. ఈ క్రమంలో ఆసక్తికర



సన్నివేశం చోటుచేసుకుంది. రామన్న కుమారులు కాళ్లు మొక్కగా.. చంద్రబాబు వద్దని వారించారు. మీరు కాళ్లు మొక్కితే నేను కూడా అదే పని చేయాల్సి ఉంటుందని సున్నితంగా తిరస్కరించారు. గుండుమల గ్రామమంతా కలియతిరిగారు చంద్రబాబు. బాగున్నారా అని మహిళలను ఆప్యాయంగా పలకరించారు. మల్బరీ రైతు రంగనాథ్ తోటతో పాటు మల్బరీ పంటను సీఎం పరిశీలించారు. అనంతరం ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని.. ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. సంపద సృష్టించి దాన్ని ప్రజలకు పంచుతామన్నారు చంద్రబాబు. సీమలో కరువు లేకుండా చేయడమే తమ సంకల్పమన్నారు. ప్రజావేదిక కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతుండగా పదే పదే వర్షం పడింది. అయినా ప్రజలెవరూ వెళ్లిపోకుండా ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు.

# హబ్సిగూడ డివిజన్ లో సుడిగాలి పర్యటన చేసిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్




హబ్సిగూడ, ఆగస్టు 1( అగ్రనేత ): హబ్సిగూడ డివిజన్ లో చేపట్టవలసిన అభివృద్ధి పనులను అధికారులతో కలిసి హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ గురువారం సుడిగాలి పర్యటన చేశారు.ఈ సందర్భంగా మధుర నగర్ పార్క్ లో పచ్చదనం పెంపొందించడం కోసం గార్డెనింగ్, చెట్లపెంపకం, గురించి అధికారులకు తెలియజేశారు. అదేవిధంగా రామంతపూర్ ప్రధాన రహదారిలో రోడ్డు డివైడర్ మధ్యలో చెట్ల కుండీలు ఏర్పాటుచేయాలని ఎల్ బి నగర్ జోన్ యుబిడి డిప్యూటీ డైరక్టర్ చంద్రశేఖర్, యబిడి ఎఈ నర్సింహ్మారావు లకు తెలియజేశారు. అనంతరం కామాక్షిపురం, వెంకటరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్య ఉందని తెలపడంతో హెచ్ఎండబ్లుఎస్ ఎఈ రవీందర్ కలిసి పనులను పరిశీలించి డ్రైనేజీ సమస్య తీర్చాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, కల్మకల లింగం,అంజిరెడ్డి, మల్లేష్,స్థానికులు తదితరులు పాల్గొన్నారు

# మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో సంతకాల సేకరణ




మల్లాపూర్, ఆగస్టు 1( అగ్రనేత ):మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ మల్లాపూర్ మాజీ కౌన్సిలర్, చర్లపల్లి డివిజన్ బిజెపి ఇన్ చార్జీ కేశవరం ఆంజనేయులు ఆధ్వర్యంలో మల్లాపూర్, హెచ్ బి కాలనీలలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ చర్లపల్లి జంక్షన్ ఏర్పాటు అవుతున్న నేపథ్యంలో మల్లాపూర్ హెచ్. బి కాలనీ వాసులకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే అనువుగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే రెండో విడతగా ఎంఎంటీఎస్- 2 మంజూరైన నేపథ్యంలో మల్లాపూర్, హెచ్ బి వాసులకి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈసీఐఎల్, ఎన్ ఎఫ్ సి 60 సంవత్సరాల క్రితమే ఏర్పాటయ్యాయని, మల్లాపూర్ ప్రాంతంలో నివసించే వివిధ పనులపై అనునిత్యం ప్రయాణం కొనసాగిస్తారని 70 సంవత్సరాల క్రితమే మల్లాపూర్ మీదుగా రైల్వే లైన్ వెళ్లినప్పటికిని రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయకపోవడం వల్ల మల్లాపూర్ హెచ్ బి కాలనీ వాసులు రైల్వే ప్రయాణానికి దూరమవుతున్నారని పేర్కొన్నారు.మల్లాపూర్, హెచ్ బి కాలనీ తదితర ప్రాంతాల్లో సుమారు 120 కాలనీలు వెలిసి ఉన్నాయని వివరించారు. గతంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయకు మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం ఇచ్చినట్టు ఆంజనేయులు గుర్తు చేశారు. సంతకాల సేకరణ అనంతరం మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు అందజేసినట్లు వెల్లడించారు. మల్లాపూర్ లో రైల్వే స్టేషన్ ఏర్పాటు చేయాలని పార్లమెంట్ లో ప్రస్తావని తీసుకురావాలని ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకువెళ్తామని తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ కాలనీ అధ్యక్షులు నరసింహ, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కటార్ల శేఖర్ బాబు, బిజెపి నాయకులు సతీష్, కాలనీవాసులు రవికుమార్, శ్రీకాంత్ రెడ్డి శ్రీను మురళి భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం,డిప్యూటీ సీఎం ల దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు





రామంతపూర్, ఆగస్టు 1 ( అగ్రనేత ):రామాంతపూర్ డివిజన్ మెయిన్ రోడ్ హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్ దగ్గర ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆదేశాల మేరకు మాజీ కార్పొరేటర్ గంధం జోత్స్నా నాగేశ్వరావు ఆధ్వర్యంలో సీఎం,డిప్యూటీ సీఎం ల దిష్టిబొమ్మ దహనం చేసి శవయాత్ర నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళా నేతలపై ముఖ్యమంత్రి అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని పేర్కొన్నారు. నిండు శాసనసభలో సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళల పట్ల అత్యంత అవమానకరంగా ప్రవర్తించారు. వారి ప్రవర్తన తెలంగాణ మహిళలందరికీ ఆశ్చర్యానికి గురిచేసిందని. వెంటనే సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లకు సీఎం, డిప్యూటీ సీఎం లు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని తెలిపారు. సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి లు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు కూడా ఎంతో హుందాగా, ప్రజలకు సేవ చేసే గుణం వారిదని అన్నారు. అలాంటి మహిళ నేతలను ఇంత చులకనగా మాట్లాడటం సిగ్గు చేటని కాంగ్రెస్ నాయకులు చేసిన ఈ వ్యాఖ్యలు వారిద్దరిపై మాత్రమే కాదు మొత్తం మహిళలపై వారికున్నా చులకన భావాన్ని తెలియజేస్తుందన్నారు . కచ్చితంగా మహిళలంతా కాంగ్రెస్ నేతల వ్యవహార శైలిని గమనిస్తున్నారని వారికి సరైన సమయంలో బుద్ధి చెప్పటం ఖాయమని వెల్లడించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు మధుసూధన్ రెడ్డి ,మీసాల సంపత్ రావు ,శంకర్ , కొప్పు నర్సింగ్ రావు ,తుట్ నరసింహ ,శ్రీకాంత్ గౌడ్ ,ప్రశాంత్ గౌడ్ ,ఆలే రమేష్ ,మద్దురి శ్రీనివాస్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,సాలార్ ,చేగురి శ్రీను ,ఫయాజ్ ,టోనీ ,ప్రవీణ్ యాదవ్ ,మహిళా నాయకులు సంధ్య ,జానకి ,కుర్న లక్ష్మి ,లక్ష్మి ,తుముల లక్ష్మి , మంజుల,స్వప్నా ,భాగ్య ,సబితా తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణ తీర్పుకు నిరసన తెలిపిన మాల మహానాడు నాయకులు




కూసుమంచి అగ్రనేత:ఎస్సీ వర్గీకరణ తీర్పుకు వ్యతిరేకంగా కూసుమంచి మండల కేంద్రంలో మాల మహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం నందు భారీ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ కార్యక్రమములో మాల మహానాడు మండల నాయకులు కందుల వీరబాబు మాట్లాడుతూ క్రితంలో ఎస్సీ వర్గీకరణ చేసే హక్కు రాష్ట్రానికి లేదని ఇదే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మర్చిపోయి అదే సుప్రీంకోర్టు రాష్ట్రానికి వర్గీకరణ చేసే హక్కు కల్పించడం ఎంత వరకు సబబు అని కందుల వీరబాబు డిమాండ్ చేశారు. విడివిడి కులాల నీటిని కలిపి ఒకే గోడు కిందికి వచ్చి దానికి షెడ్యూల్ కులాలను పేరు పెట్టి విడివిడిగా ఉన్న షెడ్యూల్ తెగల ను కలిపి షెడ్యూల్ ట్రైబ్ గా పేరు పెట్టి భారత రాజ్యాంగంలో పొందు పరిచారు .అట్టి కులాలలో విడదీసే హక్కు ఈ రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందా ఎలాంటి కుల గనన జరగకుండా ఆర్డియన్స్ ద్వారా వర్గీకరణ చేసానడం భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించడం కాదా అని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కి గుర్తు చేశారు. మాల మహానాడు నాయకుడు దమల్ల పాపారావు మాట్లాడుతూ కేంద్రం ఎన్డీఏ గవర్నమెంట్ ప్రధాని ఒక కులానికి సపోర్ట్ చేయటం సరికా దని రెండు కులాలను కూడా సమదృష్టితో చూడాలని తెలియ జేశారు. బొల్లెద్దు వెంకన్న మాట్లాడుతూ సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వాలకు ఎస్సీ వర్గీకరణ చేసుకోవచ్చు అనే అధికారాలు ఇవ్వటం సరైనది కాదని దీన్ని వెంటనే వాపస్ తీసుకోవాలని పేర్కొన్నారు . ముందుగా కుల గనన ను చేయకుండా సుప్రీంకోర్టును స్వాగతిస్తూ వర్గీకరణ చేస్తాను అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. కందుల గోపి మాట్లాడుతూ రాష్ట్రంలో ఐక్యతగా ఉండబడి నటువంటి ఎస్సీ కులాలను విభజిస్తే ఈ రాష్ట్ర ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు దామల్ల చిన్న పాపారావు, శానం ముత్తేశం, పెరం మల్లయ్య, రాజు, కొండ రవి, దామల్ల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# సండ్రపల్లి వెంకటయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



హబ్సిగూడ, ఆగస్టు 1( అగ్రనేత ): నోయాల్ ఫార్మా ఎండీ సండ్రపల్లి వెంకటయ్య పుట్టిన రోజు సందర్భంగా హబ్సీగూడ స్ట్రీట్ నంబర్ 8 లోని తన నివాసంలో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నాగారం బాబు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి బే షరతుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి:కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్





**-ఉప్పల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ నాయకులు**

**ఉప్పల్, ఆగస్టు 1 (అగ్రనేత ):**టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రివర్యులు కేటీఆర్, ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ల ఆదేశాల మేరకు ఉప్పల్ నియోజకవర్గంలోని పిస్తా హౌస్ చౌరస్తాలో కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, మీర్పేట్ కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉప్పల్ నియోజకవర్గంలోని టీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శివయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు బన్నాల గీత, జేరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ నిన్న జరిగిన శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బే షరతుగా ముఖ్యమంత్రి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి 1 కోటి 70 లక్షల మంది మహిళ ఓటర్ల ఓట్లు వేయించుకొని మహిళలకు అబద్ధపు పూరిత వాగ్దానాలు చేసి ఎన్నికల అనంతరం మహాలక్ష్మి ద్వారా రూ.2500 ప్రతి మహిళకు ఇస్తానన, కళ్యాణ లక్ష్మి ద్వారా ఒక లక్ష 116 రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తానని మహిళలను మోసం చేసిందే కాక తెలంగాణ రాష్ట్రానికి రెండు సార్లు మంత్రిగా పని చేసిన సబితా ఇంద్రారెడ్డి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసి అక్కల మాటలు వింటే జూబ్లీ బస్టాండ్ లో అడుక్కుతినాల్సి వస్తుందని మాట్లాడడం యావత్ మహిళాలోకాన్ని కించపరిచినట్లేనని అని పేర్కొన్నారు. యాత్ర నారియస్తు పూజ్యంతే రామయంతి తత్ర దేవత. ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో అక్కడ దేవతలు నివసిస్తారని. ఎన్నో మాటలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ఈ శ్లోకం ద్వారా జ్ఞానోదయం కలగాలని మహిళల పట్ల ఇకనైనా గౌరవంగా ఉండే విధంగా ఆ భగవంతుడు ముఖ్యమంత్రి కి సద్బుద్ధి ప్రసాదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉద్యమ నాయకులు పెద్ద ఎత్తున మహిళ నాయకురాలు నియోజకవర్గ వివిధ డివిజన్ల మహిళా అధ్యక్ష కార్యదర్శులు, కార్మిక , యువజన, విద్యార్థి సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





నాచారం, ఆగస్టు 1( అగ్రనేత ): నాచారం రామ్ రెడ్డి నగర్ లో 10 లక్షల రూపాయల వ్యయంతో కొత్తగా నిర్మించనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు గురువారం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తొందరలోనే రామ్ రెడ్డి నగర్ లో సిమెంట్ రోడ్లు కూడా వేయించి ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తామని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలమండలి మేనేజర్ వేణుగోపాల్ బి ఆర్ ఎస్ గ్రేటర్ నాయకులు సాయి జన్ శేకర్, రమణారెడ్డి, భూపాల్ రెడ్డి, విఠల్ యాదవ్, టేకులపల్లి రామచందర్, దాసరి కర్ణ, గణేష్, చంద్రశేఖర్, కట్ట బుచ్చన్న గౌడ్, అనిల్ రామ్ రెడ్డి నగర్ కాలనీవాసులు రామ్ రెడ్డి, మధుకర్ రెడ్డి నరసింహ మధుసూదన్ రెడ్డి అక్రమ్ ప్రకాష్ వహీద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ గ్రామంలో ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో ఖేఢ్ ఎమ్మెల్యే సతీమణి పి అనుపమ సంజీవ్ రెడ్డి




సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 01 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో పరిధిలో ఆషాఢమాసం సందర్భంగా గురువారం పురస్కరించుకుని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి బోనాల పండుగ వైభవంగా గ్రామ పెద్దలు గ్రామస్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సతీమణి పి అనుపమ సంజీవ్ రెడ్డి పాల్గొని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆషాఢ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి బోనాన్ని ఎత్తుకొని అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదక్షణాలు చేయడం జరిగింది.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందుతూ తీర్థం ప్రసాదాలు అందుకున్నారు.ఈ ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్ స్వామి, సిద్దు స్వామి, నాగేష్ స్వామి, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు, గ్రామ మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ సిఐ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డిని సన్మానించిన బి ఆర్ ఎస్ నేతలు




ఉప్పల్, ఆగస్టు 1( అగ్రనేత ):ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ని ఉప్పల్ బి ఆర్ ఎస్ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి వచ్చిన తర్వాత ఉప్పల్ లో పలు ఏరియాలలో భయభ్రాంతులను మర్చిపోయి హాయిగా ఉంటున్నారని, ప్రతి విషయంలోనూ చట్టరీత్యా చర్యలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉప్పల్ భగయత్ లో గంజాయి బ్యాచ్ , డ్రంక్ అండ్ డ్రైవ్, ఫ్రెండ్లీ పోలీస్ పోలీస్ పబ్లిక్ తో మమేకమై ఉప్పల్ పట్టణ ప్రజలకు సేవలు అందిస్తున్నందుకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ని అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల హనుమంత్ రెడ్డి , పిల్లి నాగరాజు , రాజవర్ధన్ గుప్తా , గోనె అర్జున్ రెడ్డి , రంగభాస్కర్ గౌడ తదితరులు పాల్గొన్నారు.

# మహారుద్ర యాగ సమహ్వాన పత్రికను ఆవిష్కరించిన.

**రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్. ఖేఢ్ ఎమ్మెల్యే సతీమణి పి అనుపమ సంజీవ్ రెడ్డి.**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 01 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో గురువారం మున్సిపల్ లో కాశీనాథ్ మందిరం ఖేడ్ నందు 300 సం,,రాల చరిత్ర గాల అతి పురాతనమైనది మహిమన్వితమైన కాశీనాథ్ లోని శివలింగని దర్శించుకొని...

శ్రావణమాసం విశిష్టమైనా మాసం సందర్భంగా కాశీనాథ్ మందిరంలో భక్త మహాదాంపతులచే రుద్రాభిషేకము, రుద్రాహొమం కార్యక్రమం నిర్వహించుటకు ఆలయ కమిటీ ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి రాకేష్ షేట్కార్ మరియు ఖేఢ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి సతీమణి పి అనుపమ సంజీవ్ రెడ్డి,ఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్ పాల్గొని కాశీ విశ్వేశ్వరుడిని దర్శించుకొని తధానతారం ఆలయ కమిటీ అధ్యక్షులు భౌగి హన్మడ్లు గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశం పాల్గొని మహారుద్ర యాగ సమహ్వాన పత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఆలయ ఈవో శివరుద్రప్ప, ఆలయాకమిటి సభ్యులు సుదర్శన్ షెట్, కోటగిరి ప్రభురాజ్ షెట్, శివాజీ, షిలా మరియు ఖేడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ పేట్ ,ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు మాణిక్ ప్రభు, రామమందిరం చైర్మన్ హన్మడ్లు షెట్,కౌన్సిలర్ వివేకానంద మహేందర్ , కాశీనాథ్ పటేల్,సాయి చరణ్,సాయి రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గ్రామములో ప్రత్యేక వైద్య శిబిరం

కూసుమంచి అగ్రనేత : కూసుమంచి మండలం కేశవాపురం గ్రామపంచాయతీలో గత 15 రోజులుగా వైరల్ ఫీవర్ జ్వరం ఒళ్ళ నొప్పులతో మంచానికే చాలామంది పరిమితం అవుతున్నారు ఇట్టి విషయంపై కూసుమంచి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ కిషోర్ గారికి తెలియజేయగా ఈరోజు డాక్టర్ కిషోర్ గారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం కేశవపురం గ్రామ స్కూల్ లో ఏర్పాటు చేయడం జరిగింది అంతేకాక %జదీూ% టెస్టింగ్ చేసి వాటిని ఖమ్మం ల్యాబ్ కి పంపిస్తున్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆరోగ్య సిబ్బంది సహకరిస్తున్నారు



# కాచం కృష్ణమూర్తి ఆశయ స్ఫూర్తితో పోరాడాలి: వ్యకసే

సూర్యాపేట టౌన్, ఆగస్టు01(అగ్రనేత న్యూస్) : తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నేవానికి భూమి కావాలని సాగిన పోరులో అగ్రభాగాన నిలిచిన కాచం కృష్ణమూర్తి ఆశయ సాధనకై పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ములకలపల్లి రాములు, మట్టి పల్లి సైదులు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో కాచం కృష్ణమూర్తి 18 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూనాడు తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పీడిత ప్రజల ప్రియతమైతే పుచ్చలపల్లి సుందరయ్య తో పని చేశారని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తికై జరిగిన వీర తెలంగాణ విప్లవ సాయుధ పోరాటంలో చురుకైన పాత్ర నిర్వహించారని అన్నారు.నాటి పోరాట ఫలితంగా 10 లక్షల ఎకరాల భూమిని పేద ప్రజలకు పంచన ఘనత ఆయనకే దక్కిందన్నారు. గ్రామాలలో దొరలు, భూస్వాములు,జాగీర్దార్లు చేస్తున్న అరాచకాలకు వ్యతిరేకంగా రాగన్న పేరుతో రహస్యంగా తిరుగుతూ సాయిధ పోరాటాన్ని ఊరు రా నిర్మించారని అన్నారు. ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడిగా కృష్ణమూర్తి పేద ప్రజల కోసం, వ్యవసాయ కూలీల కోసం కూలి పెంచాలని, భూమి పంచాలని ప్రతి వ్యవసాయ కూలీకి కూడు, నీడ, గుడ్డ, విద్య, వైద్యం అందుబాటులో ఉండాలని అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని నాటి పోరాటాల నుండి నేటితరం పోరాటాల ను మిళితం చేసుకొని దున్నేవాడికే భూమి కావాలని మిగులు సీలింగు భూములు పంచే విధంగా,



కౌలుదారులకు రక్షిత కౌలుదారు చట్టం, ఇనాం భూములలో పూర్తి హక్కులు కలిగే విధంగా అనేక పోరాటాలు నిర్వహించి చట్టాలను సాధించి పోరాటాల్లో అగ్రభాగాన నిలిచిన పోరాటయోధుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తిగారని,నేడు పేదలకు అంతో ఇంతో భూమిపై హక్కులు కలిగి ఉన్నాయంటే నాటి తరం కాచం కృష్ణమూర్తి లాంటి పోరాటయోధుల పోరాటపలమేనని అన్నారు. దేశంలో సమ సమాజ నిర్మాణం కోసం తన జీవితాన్ని పోరాటాలకు ప్రజలకు అంకితం చేసిన మహా యోధుడు కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి స్ఫూర్తిని పుణికి పుచ్చుకొని నేడు మన పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్పొరేట్, ప్రైవేటీకరణ విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, పోసనబోయిన హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, వనం సోమయ్య, గుండు సైదయ్య,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ జిల్లపల్లి నరసింహారావు, సిఐటియు జిల్లా నాయకులు శీలం శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.




**ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి**

# ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

అగ్రనేత ప్రతినిధి రామన్నపేట: ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు స్వాగతిస్తూ, ఎస్సీ 57 ఉప కులాల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు గడ్డం యాదగిరి హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎస్సీల యొక్క హక్కుల కోసం పోరాడుతూ ఢిల్లీ వరకు వెళ్లి సుప్రీంకోర్టు లోనే తెల్చుకుంటామని, అక్కడ విజయం సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. సుప్రీంకోర్టు వరకు ఎస్సీ ఉపకులాల హక్కుల పోరాట సమితి ఢిల్లీ వరకు వెళ్లి పాత్ర పోషించి, సాధించుకోవడం సంతోషమన్నారు. ఉప కులాల ఉద్యమాన్ని గుర్తించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలుపుతూ, తొందరపాటు నిర్ణయాలు కాకుండా ఉప కులాల జనాభా ఆధారంగానే లెక్కలు వేసి దాని ఆధారంగానే వెంటనే ముఖ్యమంత్రి ఇట్టి తీర్పును అమలు చేయాలని కోరారు.

# వనమహెూత్సవంలో భాగంగా మొక్కలు నాటిన ఎంపీడీవో మరియుతాసిల్దార్



కూసుమంచి అగ్రనేత : ఈరోజు వనమహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మండల ప్రజా పరిషత్ మరియు తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ ఎంపీడీవో గారు, తహసీల్దార్ గారు, ఎంపీఓ గారు, ఏపీవో గారు, ఫీల్డ్ అసిస్టెంట్ తారాచంద్ మరియు కూలీలు పాల్గొన్నారు. నాటిన మొక్కలను వాచర్ ను నియమించి, సంరక్షించాలని ఎంపీడీవో గారు ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ కు తెలిపారు.

# ప్రజలు ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే అమలు చేయాలి










కూసుమంచి అగ్రనేత: ప్రజలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి, మాస్ లైన్ నాయకుడు కమ్మకోమటి నాగేశ్వరరావు డిమాండ్. కెసిఆర్ నిరవకుశ పాలన పోయి కాంగ్రెస్ పాలన వచ్చింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేసింది. ఆర్ గ్యారంటీలు, ఇంకా ఎన్నో హామీలు మేనిఫెస్టోలో ఇచ్చింది, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 8 నెలలు పూర్తిగా కా వస్తుంది ఇచ్చిన వాగ్దానాలు అమలులో తాత స్వరం కనిపిస్తుందని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం జిల్లా నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు తిరుమలాయపాలెం మండల తాసిల్దారు కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి. అనంతరం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు సిపిఎంఎల్ మాస్ లైన్ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. కాంగ్రెస్ కొత్త ప్రభుత్వం ఈ కింది డిమాండ్ల పరిష్కారం కోసం తక్షణమే పూనుకోవాలని ఈ డిమాండ్ల సాధన కోసం సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద రాష్ట్రవ్యాప్తంగా దశల వారి ఆందోళన లో భాగంగా తిరుమలయపాలెం తాసిల్దార్ పీ.వీ రామకృష్ణ గారికి వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వటం జరిగింది. అర్హులైన ప్రతి ఒక్కరికి తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని, ఇంటి స్థలం లేని వారికి ఇంటి స్థలాన్ని గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని, అరులైన వారందరికీ ప్రభుత్వం వాగ్దానం ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికుల ప్రకటించిన 12000 జీవన భృతి వెంటనే అమలు చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనాలు అమలు చేయాలని. బోదకాలు బాధితులకు 6000 రూపాయలు పెంచాలని. ఉచితంగా మందులు. దోమతెరలు. బియ్యం. చెప్పులు. సబ్బులు తదితర వస్తువులను ప్రభుత్వం వారికి అందించాలని. బోదకాలు బాధితులకు శాతం పేరుతో పెన్షన్లు తగ్గిస్తున్నారని వాటి పెంచాలని. బోధవ్యాధి వ్యాపించకుండా నివారించాలని. గ్రామాలలో డెంగ్యూ. మలేరియా. టైఫాయిడ్ వ్యాధులు సోకకుండా అరికట్టాలని. దోమల నివారణ చర్యలు చేపట్టాలని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై ఆగస్టు 8న చలో ఖమ్మం, 21న చలో హైదరాబాద్ కార్యక్రమాలను జయప్రదం చేయాలని నాగేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకుడు. ఏఐపీకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. మాస్ లైన్ డివిజన్ నాయకులు ఎడ్లపల్లి నవీన్. %ూ%. వెంకటస్వామి. ఆరంపల వెంకన్న. వెన్నబోయిన శ్రీనివాసరావు. గొడుగు విజయ్. బొమ్మ గాని వెంకన్న. మీగడ సత్యం. ఉడుగుల మధు. ఉన్నాం నరేష్. తిమ్మిడి గొర్రెపాటి వీరయ్య.బోదకాలు బాధితులు గొర్రెపాటి నాగమ్మ. పూలమ్మ. పేర్ల బిక్షం. జనక భద్రమ్మ. గజ్జి రుక్కమ్మ. గొర్రెపాటి మల్లమ్మ. నందిపాటి దుర్గమ్మ. మల్లె బోయిన కోటయ్య. పిడిఎస్ యు నాయకుడు తిమ్మిడి రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 21, 22 తేదీలలో జరిగేతెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి.

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు

సూర్యాపేట టౌన్, ఆగస్టు01(అగ్రనేత న్యూస్) : ఆగస్టు 21, 22 తేదీలలో మోతే మండలం రాఘవాపురం ఎక్స్ రోడ్డు లోని శ్రీనివాస ఫంక్షన్ హాల్ లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 రూపాయల వాగ్దానాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నేటికీ ఏ ఒక్క ఇల్లు నిర్మాణం చేపట్టలేదు అన్నారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పేదల ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికుల కూలి రేట్లు పెంచేందుకు ప్రభుత్వం వెంటనే కొత్త జీవో విడుద చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కూలి రేట్లను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి తగిన విధంగా నిధులువిడుదల చేయలేదని ఆరోపించారు. రేషన్ షాపుల ద్వారా కేరళ వామపక్ష ప్రభుత్వం



ఇస్తున్నట్టుగా 14 రకాల నిత్యవసర సరుకులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 11 సంవత్సరాలుగా లక్షలాదిమంది పేదలు రేషన్ కార్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం తక్షణమే అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. ఎన్నికల ముందు వృద్ధులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు పింఛన్ పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు అవుతున్న పింఛన్లు పెంచింది లేదన్నారు.ఆగస్టు 2 నుండి 10 వరకు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ రంగంలో పని చేస్తున్న వ్యవసాయ కార్మికులకు వేతనాలు పెంచాలని వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహిస్తామనిఅన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పులుసు సత్యం, జిల్లా ఆఫీస్ బేరర్స్ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సోమపంగా జానయ్య, పోసనబోయిన హుస్సేన్, కడెం కుమార్, గుంజ వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, వనం సోమయ్య, సైదయ్య, వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా నాయకులు చిన్నపంగా నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వైద్యాధికారి డాక్టర్ అశ్విన్**

అగ్రనేత ప్రతినిధి రామన్నపేటలిసీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మునిపంపుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అశ్విన్ కుమార్ ప్రజలకి సూచనలు , జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ గ్రామల ప్రజా ప్రతినిధులకు, ప్రజలు, సీసనల్ వ్యాధులు ముఖ్యంగా వర్షకాలంలో ఈగల వలన కలుషితమైన నీరు, ఆహారం భూజించుట వలన సంభవించే వ్యాధులు దస్తులు (విరోచనాలు), వాంతులు, టైఫాయిడ్, పచ్చకామెర్లు, వచ్చే అవకాశం ఉన్నది అదేవిధంగా దోమల వ్యాప్తి, దోమల కాటు వలన వచ్చే ఫైలేరియా, డెంగీ, మలేరియా, చికంగుణ్య, మెదడు వాపు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నదన్నారు. వ్యాధులు వచ్చిన తరువాత బాధ పడుటకంటే, రాకుండ ఉండటానికి జాగ్రత్తలు తీసుకుంటే మంచిదని సూచించారు. ముఖ్యంగా ఇలా కొన్ని జాగ్రత్తలు పాటించాలని అన్నారు. భోజనం తినేముందు, మల విసర్జన చేసిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుకోవాలి, వేడిచేసి చల్లార్చిన నీరును లేదా రక్షిత తాగునీరు మాత్రమే త్రాగాలి, తాగే నీటిపైన, వండిన ఆహార పదర్ధాలపైన మూతలు పెట్టాలి, బయట తయారుచేసిన తిను బండరాలను తినకూడదు, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి, పరిసరాల శుభ్రత పాటించడం వలన ఈ వ్యాధులు వ్యాపించకుండా ఉంటాయని సుంచించారు. నీరు ఎక్కడైతే నిలువ ఉంటుందో అక్కడ దోమ పుడుతుందని, దోమ పుట్టింది అంటే కుట్టుడు తప్పదని, దోమ కుట్టింది అంటే వాటివలన వ్యాపించే వ్యాధులు వస్తాయన్నారు. నీటి నిలువలు ఇంట్లో, ఇంటి బయట, రోడ్లపైన ఉండకుండా చూసుకోవలసిన భాద్యతలు ప్రతి ఒక్కరిపైన ఉన్నదని, డెంగీ దోమ మన ఇండ్లళ్ళల్లలోనే



పుడుతుందని, మన ఇంట్లో వాడిపడేసిన ప్లాస్టిక్ గ్లాస్సులలో, తాగి పడేసిన కొబ్బరిబొండాలలో, పగిలిపోయిన కుండళ్ళలో, వాడిపడేసిన టైరళ్లలో, పూల కుండీలలో, ఎయిర్ కూలర్ లలో ఉన్న నీటిలో వంటి వాటిలో డెంగీ దోమలు పుడతాయన్నారు. నీటి సంపుల మీద, నీటి డ్రమ్ముల మీద, నీటి కుండల మీద మర్చిపోకుండా నిండుగా మూతలు పెట్టాలి, గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నిల్ల ట్యాంకులను ఎప్పటికప్పుడు తరువుగా క్లోరినేషన్ (బ్లీచింగ్ పౌడర్) చేసే విధంగా చూడాలని, తాగు నీరు మురుగు నీరు ఎట్టి పరిస్థితులలో కలవకుండా చూడాలి. ప్రతి శుక్రవారం రోజు నీటి నిలువలు తొలగించి వాటిని తూడిచి ఆరబెట్టి కొత్త నీళ్లు పోయాలి. అందుకనే ప్రతి శుక్రవారన్ని డ్రై డే గా పాటించాలి అని తెలిపారు.

# బోరంచ లో ఘనంగా శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల పండుగ

**-మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలతో ఊరేగింపు.**
**-శివసతుల పునాదులు పోతురాజుల విన్యాసాలు.**
**- శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి దర్శించుకున్న గ్రామ పెద్దలు గ్రామస్తులు**



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 01 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో పరిధిలో ఆషాఢమాసం సందర్భంగా గురువారం పురస్కరించుకుని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి బోనాల పండుగ వైభవంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు నెత్తిపై సమర్పించుకుని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి నైవేద్యం సమర్పించి భాజా భజంత్రీలతో మహిళలు బోనం నెత్తి మీద పెట్టుకొని రోడ్డు మార్గాన గ్రామ వాడవాడలా లో వాసులు మహిళలు, పురుషులు ఘనంగా బోనాలు ర్యాలీతో బోనాలతో కన్నుల పండుగ గ ఊరేగింపు నిర్వహించారు, శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ఆశీర్వాద లతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాగా వర్షాలు కురిసి పంటలు మంచిగా పండాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పెద్దమ్మ తల్లి కోరుకుంటూ మహిళలు పురుషులు తమ తమ మొక్కులు చెల్లించుకున్నారు.శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి బోనాల మహోత్సవాల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు దాతృత్వం



**జడ్పీహెచ్ఎస్ చేగొమ్మ పాఠశాలకు బిక్షపతి మాస్టారు వితరణ**

ప్రజా పక్షం కూసుమంచి:తాను రిటైర్మెంట్ అయిన విద్యార్థుల కోసం పాటుపడతానంటూ ఓ విశ్రాంత ఉపాధ్యాయుడు బిక్షపతి మాస్టారు పాఠశాల విద్యార్థుల కోసం తన సంపాదించిన డబ్బు నుండి విద్యార్థులకు స్కూలుకు ఉపయోగపడే విధంగా వాటర్ కూలర్ స్టేజి పోడియం సీలింగ్ ఫ్యాన్ లను బహుకరించాడు వివరాల్లోకి వస్తే తాను పనిచేసిన జడ్పీహెచ్ఎస్ చేగొమ్మ పాఠశాలలోనూ 31వ తేదీన రిటైర్ అయిన కనుకుల బిక్షపతి స్కూల్ అసిస్టెంట్ బయోసైన్స్ సారు పాఠశాలకు 25 వేల రూపాయలు విలువచేసే వాటర్ కూలర్ ను బహూకరించారు.మరియు బిక్షపతి సారు పాఠశాలకు పదివేల రూపాయలు విలువ చేసే పోడియం ను బహుకరించారు. మరియు బిక్షపతి సారు పాఠశాలలోని 125 మంది విద్యార్థినీ విద్యార్థులకు మొత్తం పదివేల రూపాయలు విలుచేసే జామెట్రీ బాక్సులను ప్రతి ఒక్కరికి ఒకటి చొప్పునహో బహుకరించారు. ఈ సందర్భంగా గురువారం నాడు జడ్.పి.హెచ్.ఎస్ చేగొమ్మ ప్రధానోపాధ్యాయులు శ్రీ టి.రాధాకృష్ణ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ వి.తిరుపమ్మ హర్షం వ్యక్తం చేశారు.హొఆయనకు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో పాఠశాలహొసహ ఉపాధ్యాయులు టి.చంద్రశేఖర్ రావు, సిహెచ్.రవి కిరణ్, బి.అమ్రు, బి.యాదగిరి, వి.శ్రీనివాసరావు, ఎస్.డి షహనాజ్ బేగం, పి.రాజు, ఎం.ఝాన్సీ రాణి మరియు నాన్ టీచింగ్ సిబ్బంది ఎం.అనిల్ కుమార్, బి.రామనారాయణ సింగ్, ఎండి.జాన్ పాషా పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల జీవన స్థితిగతులపై అసెంబ్లీలో ప్రసంగించడం హర్షించదగ్గ విషయం

**కునూరు సాయికుమార్ గౌడ్**



అగ్రనేత ప్రతినిధి రామన్నపేట మండలంలోని భోగారం, సిరిపురం, వెల్లంకి, మునుగోడు, పోచంపల్లి లో చేనేత కార్మికుల జీవన స్థితిగతుల విషయంలో నకిరేకల్ నియోజకవర్గ శాసనసభ్యులు వేముల వీరేశం అసెంబ్లీ లో ప్రసంగించడం హర్షించదగ్గ విషయం అని కాంగ్రెస్ జిల్లా నాయకులు కునూరు సాయికుమార్ గౌడ్ ఈ సందర్భంగా,అన్నారు. గురువారం నాడు వనస్థలిపరంలో ఏర్పాటు చేసిన చేనేత జౌళి శాఖ ఆర్డిడి, వెంకటేశం పదవి విరమణ సందర్భంగా వీడ్కోలు సభలో వేముల వీరేశం నీ శాలువాతో ఘనంగా సన్మానించడం, జరిగింది. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు వీవర్ సెల్ రామన్నపేట మండల ప్రధాన కార్యదర్శి గోషిక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, చేనేత కులవృత్తులపై నేతన్న సాధక బాధలపై అసెంబ్లీలో శాసనసభ్యులు మాట్లాడడం గర్వించదగ్గ విష-యమని ఈ సందర్భంగా వేముల వీరేశం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు,పద్మశాలి సంఘం అధ్యక్షులు కోడి పాండునాథ్, రాపోలు గణేష్, పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం: తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ



సూర్యాపేట టౌన్, ఆగస్టు 01 ( అగ్రనేత న్యూస్ ) : ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ అంశంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నామని తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో మహనీయులు అంబేద్కర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు .30 ఏళ్లుగా మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు న్యాయమైన ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ కోసం పోరాటం చేశారని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కోసం జరిగిన పోరాటంలో అమరులైన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేని కొనియాడారు. సుప్రీంకోర్టు తీర్పు ను మాదిగ, మాదిగ ఉపకులాల విజయంగా పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సుప్రీం తీర్పును అనుసరించి వర్గీకరణ ఫలాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభ సాక్షిగా ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం నేతలు వల్దాస్ ప్రవీణ్, శ్రావణ్ వల్లపట్ల రవి, నాగరాజు, వెంకన్న , ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా ఎమ్మెల్యే వేముల వీరేశం



అగ్రనేత ప్రతినిధి రామన్నపేట: పేద ప్రజలకు అన్నివిధాల అండగా ఉంటానని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామానికి చెందిన బోయపల్లి స్వామి కుమారుడు అనారోగ్యంతో హైద్రాబాద్ లోని ప్రసిద్ధి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. మెరుగైన చికిత్స కోసం 30వేలు ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి, మారేపల్లి మల్లారెడ్డి, పూస బాలకిషన్, పున్న జగన్, జీనుకల ప్రభాకర్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సిరెడ్డి, ఎర్ర శేఖర్ గౌడ్, కూనూరు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా మందిరం 7వ వార్షికోత్సవ వేడుకలు



అగ్రనేత కోదాడ :కోదాడలోని తమ్మరబండపాలెం సాయిబాబా మందిరం 7వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు కమతం రాంప్రసాద్ మందిరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గురువారం కావడంతో భక్తులు పూజలు నిర్వహించి అన్నదానంలో సుమారు 2000 మంది సాయి మందిరంలో అన్నదానము పాల్గొన్నారుఅధిక సంఖ్యలో హాజరయ్యారు. అన్నదానం నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడుతూ సాయికీర్తనలు ఆలపించారు. సాయి నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది ఈ కార్యక్రమంలో భక్తులు మందిర నిర్వాహకులు కమతం రాంప్రసాద్ పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలి.




**ఆగస్టు2న తహసీల్దార్ కార్యాలయం, 8న కలెక్టరేట్ ముందు ధర్నాలను జయప్రదం చేయండి.**

**- కారింగుల వెంకన్న సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు**

సూర్యాపేట టౌన్ ఆగస్టు 01( అగ్రనేత న్యూస్ ) : గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలనూ వెంటనే అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న అన్నారు. ఈరోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని లెనిన్ నగర్ లో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ అధ్వర్యంలో విలేఖర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న మాట్లాడుతూ రేషన్ కార్డులు, కొత్త పెన్షన్లు, ఇల్లు, ఇండ్ల స్థలాలు, అరులైన వారందరికీ ప్రభుత్వ వాగ్దాన ప్రకారం పెన్షన్లు ఇవ్వాలని అన్నారు. రైతాంగ రుణాలను రద్దు చేయాలనీ, వెంటనే కొత్త రుణాలు ఇవ్వాలని,నిరుద్యోగ ఖాళీలపై శ్వేతపత్రం ప్రకటించి జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండు చేశారు. వ్యవసాయ కార్మికులకు ప్రకటించిన 12000 రూపాయలు జీవన భృతిని వెంటనే అమలు చేయాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు, ఇతర అసంఘటిత కాంట్రాక్టు కార్మికులకు సెలవులతో కూడిన కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ బకాయాలను వెంటనే చెల్లించాలని అన్నారు. పేదలు గుడిసెల వేసుకొని నివసిస్తున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చి,లేని వారికి ఇంటి స్థలాన్ని ఇచ్చి, గృహ నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు. ఎన్నికల హామీలు, తదితరుల డిమాండ్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వ అమలు చేయాలని ఆగస్టు రెండో తారీఖున ఉదయం 10 గంటలకు సూర్యాపేట ప్రదర్శన, తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ప్రదర్శన, ఆగష్టు 8న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు రాష్ట్ర సహయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మారసాని చంద్రకళ, పార్టీ డివిజన్ నాయకులు పిడమర్తి లింగయ్య, భూక్య రాంజీ, పిఓడబ్ల్యు జిల్లా ఉపాధ్యక్షులు సూరం రేణుక, కోశాధికారి జయమ్మ, పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్,ఐఎఫ్టియు ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు, పిడిఎస్యు నాయకులు విజయ్, సంతోషి మాత, పద్మ, సురేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవుల క్రాంతి రేఖ కాచం కృష్ణమూర్తి జల్లల పెంటయ్య




అగ్రనేత ప్రతినిధి రామన్నపేట: నిజాం సర్కార్ దోపిడిని ఎదిరించి వెట్టి మూటలను దించిన కమ్యూనిస్టు నాయకుడు కాచం కృష్ణమూర్తి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జల్లల పెంటయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,వ్య.కా.స మాజీ రాష్ట్ర అధ్యక్షుడు,సిపియం నాయకుడు కాచం కృష్ణమూర్తి 18వ వర్ధంతి స్థానిక కాచం కృష్ణమూర్తి,జగన్నాదం భవన్ లో వ్య.కా.స మండల కమిటి ఆద్వర్యంలో సాగింది. ఈ సందర్భంగా పెంటయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో ప్రజలను పీడిస్తున్న నిజాం సర్కారుకు మరియు వారి బంట్లు అయిన దొరలు,భూస్వాములకు వ్యతిరేకంగా కష్టజీవులను పేదలను ఏకం చేసి ఆయుధం పట్టి సాయుధ సమరం చేసిన గొప్ప వీరుడు కాచం కృష్ణమూర్తి అన్నారు. గుండాల మండలం నిర్మాల గ్రామంలో జన్మించి చాకలి ఐలమ్మ,భీంరెడ్డి నర్సింహ్మారెడ్డి సారధ్యంలో రైతాంగ పోరాటంలో చురుకుగా పాల్గొనా మోత్కూరు గడ్డం అమీన్ ఆగడాలను ఎండగట్టి అనేక మందిని వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేయించిన నాయకుడు అనంతరం రాచకొండ ప్రాంతంలో రాగన్నగా పేరు మార్చుకుని ప్రజల పక్షాన నిలిచారు.పోరాటం అనంతరం రామన్నపేట ప్రాంతంలో ప్రజాతంత్ర్య ఉద్యమ భాద్యతలు చేపట్టి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా అనేక కూలీ పోరాటాలకు సారధ్యం వహించాడన్నారు. చివరిదాక ఎర్ర జండా బిడ్డగా నికార్సైన కమ్యునిస్టుగా ఉన్నారన్నారు. కృష్ణమూర్తి పోరాట స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపియం టౌన్ కార్యదర్శి గాదె నరేందర్,మండల నాయకులు కల్లూరి నగేష్,గొరిగె సోములు,ఎర్ర రవిందర్,వేముల మల్లేషం,మునికుంట్ల లెనిన్,తరిగొప్పుల వెంకట్ రెడ్డి,రాసాల రమేష్,పొట్లచెర్వు నాగయ్య,గొరిగె ఆదిమల్లయ్య,మల్లేష్,బుద్ద ప్రసాద్,నాగరాజు,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# నెమ్మికల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా దార పాండయ్య



సూర్యాపేట జిల్లా, ఆగస్టు01 (అగ్రనేత న్యూస్): ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా దార పాండయ్య భాద్యతలు స్వీకరించారు. గురువారం రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ విద్య వ్యవస్థలో భారీగా బదిలీలు చేపట్టింది. అందులో భాగంగా నాగార్జునసాగర్ (విజయపురి నార్త్ )జూనియర్ కళాశాల నుంచి బదిలీ పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న యం సి రాకేంద్ కుమార్ బదిలీ పై నల్గొండ కేపీఎం కళాశాలకు వెళ్లారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ పాండయ్య కు కళాశాల అధ్యాపకులు గునగంటి వెంకటేశ్వర్లు, వి దశరధ, బల్లెం లక్ష్మయ్య, పోన్నోజు అశోక్, ఎల్ నాగార్జున, ప్రసాద్ కుమార్, పవన్ కుమార్, మమత, సరిత, మరియమ్మ,వెంకటయ్య, ఉపేంద్రాచారీ ఉన్నారు. అదేవిధంగా రికార్డు అసిస్టెంట్గండమళ్ళ చంద్రకాంత్ ..., సబా ర్డినేట్ రాములు కళాశాల లో జాయిన్ అయ్యారు. వారికి విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.

# చేపల సొసైటీ సభ్యులకు గుర్తింపు కార్డులు అందించిన డిసి సిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు

ఖమ్మం అగ్రనేత :కామేపల్లి మండలం కొమ్మి నేపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో కొమ్మి నేపల్లి- పండితాపురం గ్రామానికి చెందిన106మంది గిరిజనులు నూతన సభ్యత్వం



స్వీకరించారు. సభ్యత్వ గుర్తింపు కార్డులు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు మరియు పాలకవర్గ సభ్యులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్యా నాగేంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో. ముఖ్యఅతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ ఏజెన్సీ ఏరియాలో గిరిజనుల చట్టం ప్రకారం చేపల సొసైటీలలో కొత్తగా గిరిజనులకు మాత్రమే సభ్యత్వం వచ్చే అవకాశం ఉందని, గత 50 సంవత్సరముల నుండికేవలం చేపల వృత్తిని ఆధారంగా చేసి జీవించుకునే కులాలకు సభ్యత్వ అవకాశం లేకుండా పోయిందని వాపోయారు. సొసైటీలోని గతంలోని సభ్యులు మరియు నూతన సభ్యులు ఐకమత్యంతో కలిసి పని చేసుకోవాలని, సూచించారు. కామేపల్లి మండలంలో గిరిజనులు, గిరిజనేతరులు అన్యోన్యంగా అన్నదమ్ముల్లాగా కలిసిమెలిసి ఉన్నారని, గిరిజన చట్టం గురించి అవగాహన కల్పించి, సంఘంలో సభ్యత్వం రావటానికి కృషి చేసిన సభ్యులు భూక్యా నాగేంద్రబాబుకు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్ కు మల్లి బాబు యాదవ్ అభినందనలు తెలిపారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన సంఘం సభ్యునికి 5000 రూపాయలు వితరణగా మల్లి బాబు యాదవ్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, ఉపాధ్యక్షులు బండి నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ బానోత్ నరసింహ నాయక్, మాజీ ఉపసర్పంచ్ ధరావతలాలు, శీలం పుల్లయ్య, ధరావత లక్ష్మ, గుగులోతు కిషన్, బండి పాపయ్య, చల్ల నరసింహారావు, మామిళ్ల చిన్న నరసయ్య, అయితనబోయిన వీరభద్రం రాయల నాగ శంకర్ తురక బిక్షం బత్తుల ఉపేందర్ చల్ల మల్లయ్య దేరంగుల తిరపయ్య, మొగిలి శ్రీను, మేకల లక్ష్మీనారాయణ,మరియు సంఘం నందు ఉన్న సభ్యులందరూ పాల్గొన్నారు

# గంజాయి సాగు, రవాణా చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక. స్థానిక సిఐ చంద్రశేఖర్ రెడ్డి




సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో ఆగస్టు 01 అగ్రనేత న్యూస్ రిపోర్టర్: నారాయణఖేడ్ నియోజకవర్గంలో సిర్గాపూర్ మండలం పరిధిలో గురువారం స్థానిక సిఐ చంద్రశేఖర్ రెడ్డి,ఎస్ఐ వెంకట్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది తో కలిసి పలు తండాలో పత్తి, సోయా, పలు రకాల పంట చేనులలో ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.అనంతరం కంగ్టి సిఐ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...వివిధ గ్రామాలకు చెందిన ప్రజలకూ ముఖ్య గమనిక ఎవరైనా గ్రామంలో గంజాయి సాగు చేసిన రవాణా చేస్తున్న పట్టుబడితే కేసు నమోదు చేసి జైలుకు పంపడం జరిగింది మరియు కొత్త చట్టం ప్రకారం ఆస్తులను కూడా గవర్నమెంట్ అటాచ్ చేస్తుంది అని పేర్కొన్నారు.అనంతరం ఎవరైనా పట్టుబడితే వారికి ప్రభుత్వం నుండి వచ్చే ఎలాంటి పథకాలకు అర్హతలు కారు అని తెలిపారు.ఎవరన్నా సాగు చేసిన పోలీస్ వారికి తెలియజేయాలి వారి వివరాలు కూడా గోప్యంగా ఉంచబడును అని సూచించారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8,S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.co